W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
20-12-2025



## మణుగూరు మనుగడతో ఆటలాడొద్దు

### పీకే ఓసీ-2 ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కవిత ఫైర్

మణుగూరు ప్రజల జీవనాధారమైన పీకే ఓసీ-2 ఓపెన్‌కాస్ట్ గనిని ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తే ఊరుకోబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. శుక్రవారం మణుగూరు ఏరియా పర్యటనలో భాగంగా పీకే ఓసీ-2 గనిని సందర్శించిన ఆమె, కార్మికులు, నిర్వాసితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

02



08

## ఖమ్మం సహకార కోటల్లో

# కలెక్టర్ పాలన

- డీసీసీబీ పగ్గాలు చేపట్టిన అనుదీప్ దురిశెట్టి
- ముగిసిన పాలకవర్గాల హవా.. రంగంలోకి సర్కారీ
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 83 సంఘాల్లో అధికారుల ఏలుబడి
- మాజీలైన అధ్యక్షులు, డైరెక్టర్లు.. పల్లెల్లో మారుతున్న సమీకరణాలు

ఖమ్మం బ్యూరో, మహా

ఉమ్మడి ఖమ్మం జిల్లా సహకార రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. జిల్లాలోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు దిక్సూచిగా నిలిచే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ)తో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) పాత పాలకవర్గాల శకం అధికారికంగా ముగిసింది. బుధవారం అర్ధరాత్రితో ఐదేళ్ల పదవీకాలం పూర్తి కావడంతో, ప్రభుత్వం ఎటువంటి పొడిగింపు ఇవ్వకుండానే అధికారుల పాలనకు పచ్చజెండా ఊపింది. ఈ క్రమంలోనే ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఉదయం డీసీసీబీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సహకార అధికారి (డీసీఓ) సమక్షంలో ఆయన పగ్గాలు చేపట్టడంతో, ఉమ్మడి జిల్లా సహకార కోటలన్నీ ఇప్పుడు ప్రభుత్వ యంత్రాంగం గుప్పిట్లోకి వెళ్లాయి.

### అధికారులకు సవాలు.. రైతులపై ప్రభావం పడకుండా జాగ్రత్తలు

సాగు పనులు ముమ్మరంగా సాగుతున్న వేళ, పాలకవర్గాల రద్దు రైతు సేవలపై ప్రభావం చూపకుండా జిల్లా కలెక్టర్ అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా మిర్చి, వరి సాగు చేసే రైతులకు ఎరువులు, విత్తనాల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సంఘాల నిర్వహణ కోసం అసిస్టెంట్ రిజిస్ట్రార్లను లేదా ప్రత్యేక అధికారులను నియమించే ప్రక్రియ వేగవంతమైంది. రుణాల మంజూరు, ధాన్యం సేకరణ వంటి కీలక ప్రక్రియల్లో ఎక్కడా జాప్యం జరగకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది.



### ముగిసిన ఐదేళ్ల ముచ్చట.. మాజీలైన నేతలు

రాజకీయ చైతన్యానికి మారుపేరైన ఖమ్మం జిల్లాలో సహకార సంఘాల రద్దు అంశం ఇప్పుడు పల్లె పల్లెనా చర్చాంశంగా మారింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 83 ప్రాథమిక సహకార సంఘాలు ఉన్నాయి. ఖమ్మం జిల్లా పరిధిలో 48, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 35 సంఘాలు రైతులకు సేవలందిస్తున్నాయి. ఈ సంఘాల పరిధిలో సుమారు వెయ్యి మందికి పైగా డైరెక్టర్లు, 83 మంది అధ్యక్షులు గత ఐదేళ్లుగా బాధ్యతలు నిర్వహించారు. అశ్వారావుపేట, సత్తుపల్లి, మధిర, వైరా, పాలేరు వంటి కీలక నియోజకవర్గాల్లో సహకార సంఘాలు రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత కలిగినవి. పదవీకాల పొడిగింపు కోసం ఆఖరి నిమిషం వరకు ఆశగా ఎదురుచూసిన నేతలకు నిరాశే ఎదురైంది.



02

## మార్చి నాటికి ఖమ్మం ముఖచిత్రం మార్చేస్తాం

### ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఖమ్మం అభివృద్ధి

- వెలుగుమట్లలో భారీ అర్బన్ పార్క్, మ్యూజియం!
- లక్కారం చెరువు వద్ద శిల్పారామం
- యుద్ధ ప్రాతిపదికన మెడికల్ కాలేజీ పనులు
- రూ. 249 కోట్లతో డ్రైనేజీ వ్యవస్థకు మోక్షం
- నిధుల సమీకరణలో రాజీపడబోం
- మీడియా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## అక్రమ ఓట్ల ఏరివేతే లక్ష్యం

### ఓటర్ల జాబితా ప్రక్షాళనతోనే ప్రజాస్వామ్యానికి రక్షణ

- ఈవీఎంలపై విపక్షాల ఏడుపులు మానుకోవాలి
- ఖమ్మం జిల్లా బిజెపి సమావేశంలో జిల్లా ఇన్చార్జి బద్దం మహిపాల్ రెడ్డి ధ్వజం

02



## అప్రమత్తతో సైబర్ నేరాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి



**ఖమ్మం, మహా:** సాంకేతికత అభివృద్ధి చెందుతున్న నేటి రోజుల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సైబర్ క్రైమ్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ నందు అధికారులు, సిబ్బందికి సైబర్ క్రైమ్ నియంత్రణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరగకుండా ఉండేందుకు సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పెరుగుతున్న సాంకేతికతతో నేరాల ప్రవృత్తి మారుతున్నదని, ప్రతి ఒక్కరికి సాంకేతికత అందుబాటులోకి రావడం వల్ల కొంత మంది వాటిని దుర్వినియోగం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఫోన్ వాడకంలో మనం అప్రమత్తంగా ఉండాలని, బహుమతులు గెలిచారు, రుణం మంజూరైందని, డిస్కౌంట్, వ్యాపారాల రిటర్న్, ప్లాట్ ల విక్రయం మొదలగు వైవిధ్యమైన కారణాలతో పంపే ఎటువంటి లింక్‌లను క్లిక్ చేయవద్దని కలెక్టర్ సూచించారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామంటూ కాల్ చేసే మోసగాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో వ్యక్తిగత వివరాలు, ఓటిపి తెలియజేయరాదని అన్నారు.

## సంక్షేమం, పారదర్శకతే లక్ష్యం..



**మణుగూరు, మహా:** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని పర్సనల్ విభాగం పనితీరులో సిబ్బంది సంక్షేమం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని డీజీఎం (పర్సనల్) ఎస్ రమేష్ సూచించారు. శుక్రవారం జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఏరియా పర్సనల్ విభాగ సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సంక్షేమ అధికారులు, పిఒఏలు, ఆయా విభాగాల మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2020 నుంచి 2024 వరకు గైర్హాజరైన కార్మికులకు సంబంధించిన చార్జిషీట్, ఎంక్వైరీ ప్రక్రియను సమీక్షించారు. ఇతర కారణాలతో చార్జిషీట్ పొందిన ఉద్యోగుల ఎంక్వైరీ స్థితిగతులను కూడా పరిశీలించారు. సంక్షేమ విభాగం విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని పేర్కొంటూ, కారుణ్య నియామకాలు, మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యుల క్లెయిమ్స్‌ను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

## మార్చి నాటికి ఖమ్మం ముఖచిత్రం మార్చేస్తాం




**ఖమ్మం బ్యూరో, మహా:** ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. నగరంలో కొనసాగుతున్న పలు కీలక అభివృద్ధి పనులను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ప్రెస్ మీట్‌లో వివరాలను వెల్లడించారు. ఖమ్మం నగర ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, పర్యాటక, క్రీడా రంగాల్లో నగరాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్మిస్తున్న సింథటిక్ ట్రాక్ పనులను మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, ఈ ట్రాక్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీని నిర్వహణ బాధ్యతలను రెండేళ్ల పాటు కాంట్రాక్టరే చూసుకుంటారని, భవిష్యత్తులో శాశ్వత ప్రాతిపదికన మెయింటెనెన్స్ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అలాగే 20 ఎకరాల్లో ప్రతిపాదించిన క్రికెట్ స్టేడియం పనులను కూడా వెంటనే ప్రారంభించాలని స్పోర్ట్స్ అథారిటీని కోరినట్లు మంత్రి తెలిపారు. నగరవాసుల చిరకాల స్వప్నమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను రూ. 249 కోట్లతో ఆధునీకరిస్తున్నామని తుమ్మల వెల్లడించారు. వచ్చే మార్చి నాటికి పైప్‌లైన్ పనులు పూర్తి చేసి, మురుగు నీరు నేరుగా మున్నేరులోకి వెళ్లేలా కాలువల నిర్మాణం చేపడతామన్నారు. దీనివల్ల వర్షాకాలంలో ఎదురయ్యే ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లక్కారం చెరువు సమీపంలోని ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని శిల్పారామం ఏర్పాటుకు కేటాయించామని, హైదరాబాద్‌లోని శిల్పారామం తరహాలోనే దీన్ని సకల వసతులతో తీర్చిదిద్దుతామని మంత్రి ప్రకటించారు. ఖమ్మం నగరానికి ఒక లంగ్ స్పేస్‌గా నిలిచేలా వెలుగుమట్ల వద్ద 500 ఎకరాల విస్తీర్ణంలో భారీ అర్బన్ పార్కును అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

# మణుగూరు మనుగడతో ఆటలాడొద్దు

### పీకే ఓసీ-2 ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కవిత ఫైర్



**మణుగూరు, మహా:** మణుగూరు ప్రజల జీవనాధారమైన పీకే ఓసీ–2 ఓపెన్‌కాస్ట్ గనిని ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తే ఊరుకోబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. శుక్రవారం మణుగూరు ఏరియా పర్యటనలో భాగంగా పీకే ఓసీ–2 గనిని సందర్శించిన ఆమె, కార్మికులు, నిర్వాసితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గనిని ప్రైవేటీకరిస్తే మణుగూరు మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేసిన కవిత, ఈ మైన్‌పై వేలాది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. సింగరేణి సీఎండీనే మూడేళ్లలో మైన్ క్లోజ్ చేస్తామని చెప్పడం ప్రజల్లో భయాందోళనలకు కారణమవుతోందన్నారు. భద్రాచలం థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పేరుతో వెయ్యి మందికి ఉపాధి కల్పించిన ప్రభుత్వం, పీకే ఓసీ–2ను మాత్రం ప్రైవేటీకరించాలనుకోవడం దారుణమని విమర్శించారు. జీతాలపై ఆదాయపు పన్ను భారం, డిపెండెంట్ ఉద్యోగాలు, అలియాస్ వంటి అంశాలపై కార్మికుల పక్షాన హెచ్ఎంఎస్, తెలంగాణ జాగృతి పోరాటం చేస్తాయని ఈ సందర్భంగా కవిత ప్రకటించారు.

#### నిర్వాసిత గూడానికి కనీస వసతులూ లేవు

మణుగూరు కొండాపురం ఓపెన్‌కాస్ట్ కారణంగా నిర్వాసితులైన గొత్తికోయ గూడాన్ని కవిత సందర్శించారు. గూడానికి రోడ్డు, విద్యుత్, తాగునీరు, పాఠశాల వంటి కనీస సదుపాయాలు కూడా లేకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల సమస్యలను ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, జాగృతి తరఫున పూర్తిస్థాయిలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్ ఎం ఎస్ అధ్యక్షులు రియాజ్, మణుగూరు ఏరియా ఉపాధ్యక్షులు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

– కాంట్రాక్ట్ కార్మికుల వినతి

ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు కవితకు వినతిపత్రం అందజేశారు. కార్మిక నాయకులు మాట్లాడుతూ, సింగరేణిలో పనిచేస్తున్న 32 వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పాతికేళ్లుగా పెరగక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ధరలు ఆకాశాన్ని అంటుతుంటే జీతాలు మాత్రం స్థిరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యంతో డ్యూటీకి రాలేకపోతే వేతనాలు కట్ చేయడం, రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు ఒక రోజు గైర్హాజరైతే రెండు రోజుల వేతనం కట్ చేయడం, పెనాల్టీల పేరుతో కాంట్రాక్టర్లు డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. హైపవర్ కమిటీ వేతనాలు అమలయ్యేలా సీఎం, సింగరేణి సీఎండీతో మాట్లాడాలని కోరారు. దీనికి స్పందించిన కవిత, సింగరేణి అభివృద్ధిలో భాగస్వాములైన కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం కోసం తాను తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఓసి టు కాంట్రాక్ట్ కార్మికులు అంగోతు మంగీలాల్, ముత్తమ్మ, పద్మ, రమాదేవి, ఉషారాణి, దయాకర్, ఎం రవి పలువురు కార్మిక నాయకులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.



## పునరావాసం లేక అడవుల్లో జీవనం - కవితకు వినతి..

సింగరేణి గనుల విస్తరణ పేరుతో భూములు కోల్పోయిన పెద్దపల్లి రెవెన్యూ గ్రామ గిరిజన కుటుంబాలకు ఇప్పటికీ పునరావాసం కల్పించకపోవడం తీవ్ర అన్యాయమని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన 79 కుటుంబాలకు పైగా గిరిజన కుటుంబాలు తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు వినతిపత్రం సమర్పించి తమ గోడును వెల్లగక్కాయి. 2018లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) గనుల విస్తరణ పేరుతో తమ భూములు, ఇళ్లు, జీవనాధారాలను స్వాధీనం చేసుకున్నారని, అయితే భూసేకరణ చట్టం%-%2013 ప్రకారం జరగాల్సిన నోటిఫికేషన్లు, గ్రామసభలు, సమ్మతి, పునరావాస, పునర్వ్యవస్థాపన చర్యలు ఏవీ చేపట్టలేదని వారు తెలిపారు. ప్రతి కుటుంబానికి కేవలం రూ.1,67,500/- ఎక్స్‌గ్రేషియా చెల్లించి బాధ్యత నుంచి తప్పించుకున్నారని ఆరోపించారు. గతంలో రెవెన్యూ గ్రామంగా ఉన్న పెద్దపల్లిలో తాగునీరు, పాఠశాల, ఆరోగ్య కేంద్రం, రహదారులు, రేషన్ వ్యవస్థ ఉండేదని, ప్రస్తుతం అటవీ ప్రాంతంలో తాత్కాలిక షెడ్లలో జీవిస్తూ కనీస సౌకర్యాలకూ దూరమయ్యామని వాపోయారు. అటవీ హక్కుల చట్టం%-%2006 ప్రకారం ఉన్న హక్కులను కూడా అధికారులు నిరాకరిస్తూ అడవిలోకి వెళ్లనివ్వడం లేదని, దీంతో సంప్రదాయ జీవనాధారం పూర్తిగా కోల్పోయిన పరిస్థితి నెలకొందన్నారు. 300కు పైగా గిరిజనుల జీవన హక్కు, గుర్తింపు, గిరిజనల హోదా ప్రమాదంలో పడిందని హెచ్చరించిన బాధితులు, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమ బాట పట్టక తప్పదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన వలస ఆదివాసి గిరిజనులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొని తమ సమస్యలను కవిత దృష్టికి తీసుకెళ్లారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి

- ఒంటరి పోరులో అనూహ్య విజయాలు
- వచ్చేవి ఏ ఎన్నికలైనా సిపిఐదే పై చేయి
- స్థానిక నాయకుల తీరుతోనే పొత్తు చెడింది
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

**భద్రాద్రి బ్యూరో, మహా:** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిపిఐ అజేయ శక్తిగా నిలిచిందని అవాకులు చెవాకులు పేలిన వారి నోళ్లు ఒక్క సారిగా మూతపడ్డాయని గెలిచిన సిపిఐ సర్పంచ్లు, వార్డు సభ్యులు నిస్వార్థంగా పారదర్శకంగా ప్రజారంజక పాలన అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. నూతనంగా గెలుపొందిన సర్పంచ్లు, వార్డుసభ్యుల అభినందన సభ శుక్రవారం స్థానిక కొత్తగూడెం క్లబ్ లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా విచ్చేసిన కూనంనేని మాట్లాడుతూ గెలిచిన సిపిఐ అభ్యర్థులు ఆయా గ్రామ పంచాయితీల్లోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ఎజెండాగా ఉండాలని సూచించారు. పోటా పోటీగా ఒంటరి పోరుకు దిగిన సిపిఐ జిల్లా వ్యాప్తంగా 47 సర్పంచ్ స్థానాలను మంచి మెజార్టీతో గెలుచుకుందని అదే విధంగా 57 ఉపసర్పంచ్ పదవులు దక్కించుకోగా, 432 వార్డుల్లో ఎర్రజెండా రెపరెపలాడుతోందన్నారు. మేజర్ గ్రామ పంచాయితీలను సైతం సిపిఐ ఖాతాలో వడ్డాయని తెలిపారు. తాము కాకలు తీరిని రాజకీయ పండితులం అని చెప్పుకునే వారి ప్రాంతాల్లో కూడా సిపిఐ దూసుకుపోయిందని కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ కంటే సిపిఐకి అత్యధిక ఓట్లు పోలయ్యాయని చెప్పారు. ముగిసిన ఎన్నికల్లో సిపిఐకి కాంగ్రెస్ పార్టీ కనీసం మద్దతు తెలపలేదని కానీ సిపిఐ స్నేహధర్మాన్ని పాటిస్తూ గతంలో కాంగ్రెస్ నర్పంచ్లు ఉన్న స్థానాల్లో తాము పోటికి నిలుపలేదని చెప్పారు. అయినప్పటికీ కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగితూ దిగజారుడు రాజకీయాలు చేశారని విలువలతో కూడుకున్న రాజకీయాలు క్రమశిక్షణతో ఉన్న తాము తప్పిదాలకు తావివ్వలేదని చెప్పారు. కొందరు సిపిఐది ఏముందిలే, గత అసెంబ్లీ ఎన్నికల్లో తామే గెలిపించాం, వాళ్లకు అంత సీన్ లేదంటూ అవాకులు చెవాకులు పేలారని కానీ దిమ్మదిరిగే ఫలితాలు సొంత కావడంతో ఇప్పుడు వారు ఎక్కడున్నారో కూడా అంతు చిక్కడం లేదని యద్దేవా చేశారు. ఇప్పటికైనా మాటలు జారడం మానుకుని స్నేహ బంధాన్ని నిలుపుకుంటే మంచిదని హితవు పలికారు. త్వరలో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరగబోతున్నాయని ఆ తర్వాత మున్సిపాలిటీ, కార్పోరేషన్ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఏ ఎన్నికలు వచ్చినా సిపిఐ దే పై చేయని, ఆ నాటి రాజకీయ పరిస్థితులు, ఆయా పార్టీల రాష్ట్ర పెద్దల నిర్ణయాల మేరకు కార్యచరణ ఉంటుందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ గెలిచిన అభ్యర్థులు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని ఓటమి పాలైన వారు కృంగిపోకుండా రానున్న ఎన్నికల్లో సత్తా చాటేందుకు మనోధైర్యాన్ని కూడగట్టుకుని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం గెలుపొందిన సర్పంచులు ఉపసర్పంచులతో పాటు వార్డు సభ్యులకు మెమొంటోలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గసభ్యులు సలిగంటి శ్రీనివాస్, నరాటి ప్రసాద్, సరెడ్డి పుల్లారెడ్డి, దుర్గారాసి వెంకటేశ్వర్లు, వి.పూర్ణచందర్ రావు, మున్నా లక్ష్మికుమారి, కే.సారయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, ఎస్ డి.సలీం, చంద్ర నరేంద్ర కుమార్, వాసిరెడ్డి మురళి, మువ్వా వెంకటేశ్వరరావు, బంధం నాగయ్య, ఉప్పుశెట్టి రాహుల్, మండల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, నూతన సర్పంచులు, ఉప సర్పంచులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.





## తల్లాడ మండలం సర్పంచ్‌లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ, మహా:** తల్లాడ నారాయణపురం బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు సన్మాన కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన తో విర్రవీగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పేందుకు బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ సర్పంచ్ ఎన్నికల్లో అపూర్వ విజయాన్ని అందించిన సత్తుపల్లి నియోజకవర్గ గ్రామీణ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు తమ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి నిబద్ధతతో పనిచేయాలి అధికార పార్టీ నుంచి ఎలాంటి వేధింపులు ఎదురైనా మీకు అండగా నిలిచి పోరాడేందుకు నేను సిద్ధంగా ఉన్నాను, సర్పంచ్ ఎన్నికలతోనే కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైంది రానున్న జడ్పిటిసి ఎంపిటిసి మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి తప్పక ఓటమి ఎదురుకానుంది. బిఆర్ఎస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించిన ప్రతి గ్రామీణ ఓటరుకు ధన్యవాదాలు ప్రజలు మా పై పెట్టిన నమ్మకానికి తగ్గినట్టే మా బి ఆర్ఎస్ పార్టీ సర్పంచుల పనితీరు ఉంటుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు పెరిక. నాగేశ్వర రావు,(చిన్నబ్బాయి),గొడ్ల. ప్రభాకర్, కోసూరి. ధనలక్ష్మి, కోడూరు. ఉమాదేవి, నల్లగొర్ల. రాధ, వనిగండ్ల. మాధవ రావు, మాజీ ఎంపీపీ దొడ్డ.శ్రీనివాసరావు,బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డం.వీర మోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకట్ లాల్ , టీడీపి మండల నాయకులు ధూపాటి భద్రరాజు,టిడిపి మండల అధ్యక్షుడు సరికొండ శ్రీనివాసరాజు, నాయకులు కేతినేని చలపతిరావు, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కొమ్మినేని సత్యనారాయణ, మొక్క కృష్ణార్జున్, కర్నాటి లక్ష్మారెడ్డి, ముఖర దోనేష్, వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, పెరిక. శ్రీలేఖ, గుంటుపల్లి కుమారి, ఎనీక వెంకట్ లక్ష్మి, షేక్ .కమల్,సంగాసాని. శ్రీను, శీలం.శ్రీనివాస రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 21న ప్రపంచ ధ్యాన దినోత్సవం

**కూసుమంచి, మహా:** ప్రపంచ శాంతి మరియు మానసిక ప్రశాంతత కోసం ఈ నెల 21న జరగనున్న 'ప్రపంచ ధ్యాన దినోత్సవం' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ మేరకు కూసుమంచి కేంద్రంలో గురువారం ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించి, కరపత్రాలను పంపిణీ చేశారు.



## విలేకరి రామును పరామర్శించిన నాయకులు

**కూసుమంచి, మహా:** సీనియర్ పాత్రికేయులు అంతోటి రాము ను బీజేపీ, టీడీపీ కూసుమంచి మండల నాయకులు గురువారం పరామర్శించారు. మూడు రోజుల క్రితం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో కాలుకు సంబంధించి శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేసుకొని కూసుమంచి మండల కేంద్రంలో తమ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటున్న వెలుగు దినపత్రిక విలేఖరి అంతోటి రాము ను పరామర్శించారు. వారు త్వరగా కోలుకుని యధావిధిగా తన వృత్తిలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించడం జరిగినది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు దామళ్ల కోటి, అడపా శివ, మహమ్మద్ తాహిర్ హుస్సేన్, మండల బీజేపీ నాయకులు పొన్నం ఉపేందర్ నాయుడు తదితరులు పాల్గొనడం జరిగినది.



## గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్‌పై ఫిర్యాదు

**అశ్వారావుపేట, డిసెంబర్ 19, మహా :** అశ్వారావుపేట మండలంలో ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు డిసెంబర్ 14, 2025న జరిగిన పోలింగ్‌లో కొన్ని పోలింగ్ కేంద్రాల్లో నమోదైన ఓటింగ్ వివరాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ప్రకారం, మండల పరిధిలోని కొన్ని పోలింగ్ బూత్‌లలో నమోదైన ఓట్ల సంఖ్య, అక్కడ ఉన్న ఓటర్ల సంఖ్యకు పొంతన లేకుండా ఉన్నట్లు పేర్కొన్నారు. బూత్ నంబర్లు 1618, 1619లలో నమోదైన ఓట్ల లెక్కలపై స్పష్టత లేదని ఫిర్యాదులో వివరించారు. అలాగే, కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం అసాధారణంగా నమోదైనట్లు పేర్కొంటూ, సంబంధిత రికార్డులు, ఫారమ్‌లు, ఓటర్ల జాబితాలను పరిశీలించాలని ఫిర్యాదుదారు కోరారు. పోలింగ్ సమయంలో విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది పాత్రపై కూడా విచారణ జరపాలని ఫిర్యాదులో కోరినట్లు సమాచారం. ఈ ఫిర్యాదును సంబంధిత ఎన్నికల అధికారులు స్వీకరించినట్లు తెలుస్తోంది. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై పరిశీలన జరిపి, నివేదిక సమర్పించేందుకు చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.



# అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి

## మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం, మహా:** నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం కలెక్టరేట్ లో ఖమ్మం జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి సమీక్షించారు. ఖిల్లా రోప్ వే, సింథటిక్ ట్రాక్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, శిల్పారామం, క్రికెట్ స్టేడియం, యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం, వైద్య కళాశాల, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్, సమీకృత మార్కెట్, మంచుకొండ ఎత్తిపోతల పథకం, హరిత హోటల్, టిటిడి స్కూల్, స్వామి నారాయణ గురుకుల స్కూల్, సీతారామ ఎత్తిపోతల పథకం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ పనులపై మంత్రి సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గత అనుభవాలకు భిన్నంగా ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



గ్రామీణప్రాంతాల్లో మ్యానువల్ గా చేసే అభివృద్ధి పనులను నరేగా క్రింద బుక్ చేయాలని అన్నారు. పచ్చదనం పెంచేందుకు గ్రామాలలో ప్రణాళికా బద్ధంగా మొక్కలు నాటాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రతి శాఖ నుంచి నరేగా ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు కలెక్టర్ కు పంపాలని అన్నారు. అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నది జలాలను సంపూర్ణంగా వినియోగించుకునేందుకు వీలుగా చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టు పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసుకుంటే ట్రీబ్యూనల్ ద్వారా నీటి కేటాయింపులు అధికంగా జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటి ఇబ్బందులు వస్తే సీతారామఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీటి సరఫరా చేయగలమని, దానికి సంబంధించిన అనుమతులు సాధించేలా ఫాలో అప్ చేయాలని అన్నారు. సత్తుపల్లి ట్రంకు, 4వ పంప్ హౌస్, పాలేరు టన్నెల్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఖిల్లా రోప్ వే పనులు ప్రస్తుతానికి 20 శాతం పని జరిగిందని, రోప్ వే లో వాడే మేటిరియల్ తయారీ దశలో ప్రతి అంశాన్ని అధికారులు నిశితంగా పరిశీలించాలని మంత్రి తెలిపారు. సెప్టెంబర్ 2025 లో భూమి అప్పగించినందున 15 నెలలో అగ్రిమెంట్ ప్రకారం డిసెంబర్ 2026 వరకు పనులు పూర్తి కావాలని అన్నారు.

## గెలుపొందిన బిఆర్ఎస్ అభ్యర్ధులను సత్కరించిన తాటి

**దమ్మపేట ,మహా:** స్ధానిక సంస్ధల ఎన్నికల్లో గెలుపొందిన బిఆర్ఎస్ అభ్యర్ధులను మాజీ ఎమ్మెల్యే ,మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు. మందలపల్లి లోని తన నివాసానికి విజయధరహాసంతో తాటి అభిమానులు కోకొల్లలుగా తరలివస్తున్నారు. ఈ నేపధ్యంలో శుక్రవారం వివిద మండలాలనుండి వచ్చిన బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్యరతో ఆ ప్రదేశం కిటకిట లాడింది. తాటి వెంకటేశ్వర్లు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినదించారు. దాదాపుగా 200 మంది కార్యకర్తల నడుమ గెలిచిన అభ్యర్ధులను గౌరవంగా సత్కరించారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలు చక్కని నిబద్దత తో స్ధానిక పంచాయతీ ఎన్నికల్లో తమ సత్తా చాటారని అభినందించారు. పార్టీ కూడా అభ్యర్ధులను ప్రోత్సహించి ఉంటే మరెన్నో పంచాయతీ లలో గెలుపు సాదించే అవకాశం ఉండేదని ,క్షేత్ర స్ధాయిలో పార్టీ కోసం నిస్వార్ధంగా ఎవరు పనిచేస్తున్నారో తెలుసుకోవాలని ,ఇప్పటికైనా అధినాయకులు ఈ విషయం పై ,పార్టీ ఎదుగుదల పై దృష్టి సారించకపోతే ,రాబోయే జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ సింబల్స్ పై ప్రభావితం చూపడం ఖాయమని హితవుపలికారు. కార్యక్రమంలో తాటి అభిమానులు ,బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## యాప్‌లో బుకింగ్ చేసుకుంటేనే యూరియా విక్రయించాలి

**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని నేలపట్ల, పెరికసింగారం గ్రామాలలో రైతులకు యూరియా బుకింగ్ యాప్ గురించి మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం నుండి అన్ని ఎరువుల దుకాణాలలో యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు జరుగుతాయని, రైతులు ఆండ్రాయిడ్ మొబైల్లో గూగుల్ ప్లే స్టోర్ లో ఆప్ ను డౌన్లోడ్ చేసుకొని , మండలంలో యూరియా అందుబాటులో ఉన్న దుకాణాల ద్వారా బుక్ చేసుకుని యూరియా కొనుగోలు చేసుకోవాలని సూచించారు. వారు వేసిన పంటను బట్టి ఎకరాకు సరిపడ మోతాదు ద్వారా యూరియా అందించబడుతుందని, ఎకరం లోపు రైతులకు ఒకేసారి ఇవ్వబడుతుందని, ఐదు ఎకరాల లోపు రైతులకు రెండు దఫాలలో యూరియా అందించబడుతుందని, 5 నుండి 20 ఎకరాలలో రైతులకు మూడు దఫాలలో, 20 ఎకరాల పైబడిన రైతులకు నాలుగు దఫాలలో యూరియా అందించబడుతుందని, ప్రతి దఫాకు 15 రోజుల వ్యవధి ఉంటుందని తెలియజేశారు. ఏదైనా కారణం వల్ల రైతులు ఏరియా బుక్ చేసుకున్న 24 గంటల్లోపు యూరియా తీసుకొనట్లయితే వారి బుకింగ్ క్యాన్సిల్ అవుతుందని, మరల వారు 24 గంటల తర్వాత తిరిగి బుక్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జానీ, సాయిరాం ,వంశీ ,నవీన్ , రవికుమార్ రవీందర్ సౌమ్య , ప్రియాంక మరియు రైతులు పాల్గొన్నారు.ఇదే కార్యక్రమాన్ని మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు నాయకన్ గూడెం, కిష్టాపురం, పాలేరు, చేగోమ్మ, జీళ్ళచెరువు, పోచారం గ్రామాలలో నిర్వహించారు.



## 5వ వార్డ్ అభ్యర్థిగా విజయం సాధించిన గుంటుపల్లి కుమారి రవి

**తల్లాడ, మహా :** తల్లాడ గ్రామపంచాయతి ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన టీడీపీ అభ్యర్థి గుంటుపల్లి కుమారి రవి విజయకేతనం ఎగురవేశారు. బుధవారం జరిగిన ఓట్ల లెక్కింపులో తన సమీప అభ్యర్థి పై 95 ఓట్ల మెజార్టీ తో ఘనవిజయం సాధించారు. గుంటుపల్లి కుమారి గెలుపుతో టీడీపీ, బిఆర్ఎస్ శ్రేణులు గ్రామం లో టపాసులు కాల్చి, స్వీట్స్ పంపిణి చేసి భారీ సంబురాలు జరుపుకున్నారు. 5వ వార్డ్ గెలుపుకై సహకరించిన గ్రామ ప్రజలకు, పెద్దలకు, కార్యకర్తలకు, మహిళలకు, యువతకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఈ ఘన విజయానికి కారణమైన పార్టీ తరఫున అహర్నిశలు శ్రమించి సహకరించిన మరియు ఒక్క ఫోన్ కాల్ తో దూర ప్రాంతాలనుండి వొచ్చి ఓటు వేసి 5వ వార్డ్ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## తల్లాడ మండలంలో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి రాము

**తల్లాడ, మహా:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి తనయుడు జక్కంపూడి రాము శుక్రవారం తల్లాడ మండలంలో పర్యటించారు. అమెరికా నుండి వచ్చిన ఆయన తల్లాడకు



చెందిన వైరా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేమిశెట్టి నాగన్న అనారోగ్యంతో బాధపడుతుంటే ఆయనను పరామర్శించారు. ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా స్వగ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వారినీ అభినందించి వారితో కొద్దిసేపు మాట్లాడారు. సందర్భంగా మహిళలందరితో ఆయన ఆప్యాయంగా గడిపి పేరుపేరునా అడిగి తెలుసుకున్నారు. ఆయన రావడంతో గ్రామస్తులు అందరూ సంతోషంగా ఒక్కచోట చేరి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అందరికీ మంచి జరుగుతుందని, ఎవరు అధైర్య పడద్దని ఆయన భరోసా కల్పించారు.




## గంజాయి డ్రగ్స్ పై వినూత్న అవగాహన

**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని సంతలో శుక్రవారం క్రిస్మస్ తాత తో డ్రగ్స్ నివారణ పై విన్నూత్న రీతిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు మంచి మాటలు, మంచి సందేశాలు చెబుతూ, బహుమతులు పంచుతూ ప్రజలకు శాంతా క్లాస్ (క్రిస్మస్ తాత) వేషధారణలో సూర్యపేట జిల్లాకు చెందిన సామాజిక కార్యకర్త ప్రభుత్వ ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ గంజాయి మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంజాయి డ్రగ్స్ వ్యతిరేకంగా మత్తు బారిన పడే జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్న యువతకు మరియు ప్రజలకు సందేశాలతో అవగాహన కల్పిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కోసం తనవంతు కృషి చేస్తున్నారు జాతరలు ఉత్సవాలు వారాంత సంతలో మరియు రద్దీగా ఉన్న ప్రాంతాలలో సెలవు రోజులలో ఖాళీ సమయంలో మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలకు గంజాయికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా జన చైతన్య చేస్తూ యువతకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల శారీరక మానసిక ఆరోగ్య ఆర్థిక సమస్యలు మరియు ప్రమాదాలు అగత్యాలు ఎన్నో జరుగుతున్నాయి.

# నిత్యం ప్రజల్లో ఉండి పనుల చేయాలి






**కూసుమంచి, మహా:** నూతనంగా గెలిచిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులందరు ప్రజల్లో ఉంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామిలను అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేట శ్రీనివాస్ రెడ్డి సూచించారు. కూసుమంచి మండలం లోని మల్లేపల్లి గ్రామ పంచాయతీకి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా విజయం సాధించిన తెల్లమేకల భవితకనకయ్య దంపతులను, ఉపసర్పంచ్ తోటకూరి క్రిష్ణారావు, వార్డు సభ్యులను, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. మంత్రిని ర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ దంపతలును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. మల్లేపల్లి గ్రామంలో 20ఏళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేసినందుకు, సర్పంచ్, ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను మంత్రి అభినందించారు. ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేసేందుకు పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు అవసరమైన అన్ని పనులను పూర్తి చేస్తామని, ప్రజలతో నిత్యం అందుబాటులో ఉంటూ పనిచేయాలని సూచించారు. నిజాయతీగా, నిబద్ధతగా ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన గేట్ రేలకాయలపల్లి నూతన సర్పంచ్, ఉప సర్పంచ్

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం గేట్ రేలకాయలపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ గా ఎన్నికైన కేలోతు మంగ బన్ని, ధర్మసోత్ కోటేష్ ,శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ను కొత్తగూడెం లోని ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మాట్లాడుతూ గేట్ రేలకాయలపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని, అందుకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, మాట్లాడుతూ ఓటు వేసి గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఆశీర్వాద బలం తనకు ఎల్లవేళలా ఉండాలని, గ్రామపంచాయతీ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను వారు కోరారు. గ్రామ పంచాయితీని అభివృద్ధి చేయడంలో తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా కెలోతు మంగ బన్ని, కోటేష్ తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, గ్రామ అధ్యక్షుడు రామారావు ,వార్డ్ సభ్యులు కుమార్,అజ్మీరా జ్యోతి,మూడ్ సుమన్,రవితేజ,సునీత,భాస్కర్ గ్రామ పెద్దలు రమేష్, రాంబాబు, మూడ్ విరాన్న ,వీరాస్వామి, గుగులోత్ రాములు, వీరు, రాంమూర్తి , సూర్య, తదితరులు ఉన్నారు



## పంచాయతీ సమస్యలపై దృష్టి సారించిన భాగ్యనగర్ సర్పంచ్ హీరాలాల్



**కారేపల్లి, మహా:** సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ హీరాలాల్ పంచాయతీ సమస్యలపై దృష్టి సారించారు. దీనిలో భాగంగా భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ గ్రామాలలోని చెత్తను సేకరించెందుకు ఉపయోగించే ట్రాక్టర్ రిపేర్ తో మూలన పడి ఉండడంతో ట్రాక్టర్ను గ్రామపంచాయతీ సిబ్బందితో తానే స్వయంగా షెడ్డుకు తీసుకువెళ్లి రిపేర్లు చేయించడం జరిగింది. గ్రామ పరిశుభ్రత కోసం ప్రతి రోజు ట్రాక్టర్లను తిప్పతు చెత్తలను స్వీకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతానని తెలిపారు .అలాగే గ్రామంలో ఇంకా ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది బానోత్ గణేష్ , నంద తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ అభివృద్ధి ఎజెండా సర్పంచ్ వరలక్ష్మి రాజు



**కారేపల్లి, మహా:** గ్రామపంచాయతీలో మౌలిక వసతుల కల్పనతోపాటు పంచాయతీ అభివృద్ధి ఎజెండాగా పని చేస్తానని సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి సర్పంచ్ గా ఎన్నికైన గుగులోత్ వరలక్ష్మి రాజు, అన్నారు. ఉసిరికాయలపల్లి గ్రామంలో శుక్రవారం సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ సహకారంతో గ్రామ ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉసిరికాయల పల్లి గ్రామం నుండి శాంతినగర్ ఆర్ అండ్ బి రోడ్డు వరకు బీటీ రోడ్డు ఏర్పాటుతోపాటు పంచాయతీలో డ్రైనేజీ వ్యవస్థ ఉండేలా పనిచేస్తానన్నారు. పంచాయతీలో అంతర్ రహదారులకు సీసీ ఏర్పాటుతో పాటు తాగునీరు విద్యుత్ సౌకర్యం ఉండేలా కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.

## యూరియా పంపిణీ కోసం పాసు పుస్తకాలు



**నేలకొండపల్లి:** రైతులకు యూరియా ను పారదర్శకత తో పంపిణీ చేసేందుకు పాసు పుస్తకాలు అందించనున్నట్లు సోసైటీ చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలం లోని పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు యూరియా పంపిణీ ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...సోసైటీ కి వచ్చిన యూరియా ను రైతులందరికీ విస్తీరణం ప్రకారం అందించనున్నట్లు తెలిపారు. రైతులు ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. పాసు పుస్తకాల ద్వారా యూరియా ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ సీఈవో ఏ.నాగేశ్వరరావు. సూచించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ సీఈవో ఏ.నాగేశ్వరరావు, సోసైటీ ఉపాధ్యాక్షుడు కలకుంట్ల శ్రీను, డైరెక్టర్లు విజయభాస్కర్, తిరపయ్య, బాలాజీ, నాగేశ్వరరావు, శ్రీను, సామేల్, వెంకటమ్మ, సోసైటీ మాజీ అధ్యక్షుడు నల్లాని మల్లిఖార్జున్రావు, వీరారెడ్డి, ప్రవీణ్, రాంబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బుకింగ్ యాప్‌తో సులభంగా ఎరువులు పొందండి



**నేలకొండపల్లి, మహా:** రైతులు ఎరువుల దుకాణాల వద్ద వేసి ఉండకుండా బుకింగ్ యాప్ ద్వారా సులభంగా పొందాలని కట్టుకాసారాం వ్యవసాయ విస్తీరణాధికారి బీ.శిరిష సూచించారు. మండలం లోని కట్టుకాసారం లో శుక్రవారం రైతులకు అవగాహాన సదస్సు ను నిర్వహించారు. బుకింగ్ యాప్ ఎలా చేసుకోవాలో రైతులకు వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు...సాగు చేసిన పంటలకు సరిపడా యూరియా సకాలంలో అందించే లక్ష్యంతో ప్రభుత్వం యాప్ ను ప్రవేశపెట్టిందని అన్నారు. యూరియా బుకింగ్ యాప్ ఈ నెల 20 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు అ లోకి వస్తుందని ఆమె తెలిపారు. రైతులు యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు అరవిందరావు, రామాచారి, దామోదర్రావు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిషత్ ఎన్నికలలో సీపీఐ అభ్యర్థులను గెలిపించాలి



**నేలకొండపల్లి, మహా:** త్వరలో జరగనున్న మండల పరిషత్, జడ్పీటీసీ ఎన్నికలలో సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కాశిబోయిన అయోధ్య కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...స్థానిక సంస్థల ఎన్నికలలో కమ్యూనిస్టులు అనేక పంచాయతీలలో జెండా ఎగురవేశారని అన్నారు. అదే విధంగా కమ్యూనిస్టులు బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారని పేర్కొన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో మరిన్ని స్థానాలలో విజయం సాధించేలా పని చేయాలని సూచించారు.

## వరి దహనం నివారణపై రైతులకు అవగాహన

**మణుగూరు, మహా:** వరి పంట అవశేషాల దహనం వల్ల కలిగే దుష్పరిణామాలపై మణుగూరు, అన్నారం, కట్టు మల్లారం గ్రామాల రైతులకు మణుగూరు వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి దహనం చేయడం వల్ల తీవ్ర వాయు కాలుష్యం ఏర్పడటంతో పాటు నేల సారవంతం తగ్గిపోవడం, నేలలోని సూక్ష్మజీవులు నాశనం కావడం జరుగుతుందని తెలిపారు. దీని ప్రభావం దీర్ఘకాలంలో వ్యవసాయ ఉత్పాదకతపై తీవ్రంగా పడుతుందని హెచ్చరించారు.

## మణుగూరు ఏటీసీ కేంద్రాన్ని సందర్శించిన
# డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ ఐటిఐలోని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ)ను డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కే విజయభాస్కర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఐటిఐలో నిర్వహిస్తున్న వివిధ కోర్సులు, వాటికి అనుసంధానంగా ఉన్న ఆధునిక యంత్ర పరికరాల వివరాలను పూర్తిగా తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ విధానం, నమోదు అయిన విద్యార్థుల సంఖ్యను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న నైపుణ్యాభివృద్ధి అవకాశాలను ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఇటువంటి అత్యాధునిక శిక్షణ కేంద్రాల ద్వారా యువతకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. రానున్న కాలంలో యువత ఈ అవకాశాలను అందిపుచ్చుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఏటీసీ కేంద్రంలో ఉన్న పెండింగ్ సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి, భద్రాచలం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఏ ఏసు పాదం, ఇల్లందు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పీవీకే శర్మ, మణుగూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బిఎన్ రాజు, మణుగూరు ఐటిఐ ఏటీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## లెప్రసీ సర్వేను పరిశీలించిన డాక్టర్ నిశాంత్ రావు



**మణుగూరు, మహా:** మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించనున్న లెప్రసీ సర్వేను డాక్టర్ నిశాంత్ రావు పరిశీలించారు. ఈ సర్వే ఈ నెల 18వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 14 రోజుల పాటు పీహెచ్‌సీ పరిధిలోని అన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కుంకుడు చెట్ల గుంపు గ్రామాన్ని సందర్శించిన డాక్టర్ నిశాంత్ రావు మాట్లాడుతూ, శరీరంపై రాగి రంగు మచ్చలు కనిపించడం, స్పర్శ లేకపోవడం వంటి లక్షణాలు ఉంటే లెప్రసీ అనుమానించి వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని సూచించారు. సర్వే విజయవంతం కావాలంటే ఆశా కార్యకర్తలకు గ్రామస్తులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రాంప్రసాద్, విజయ తదితరులు పాల్గొన్నారు..

## డ్రా పద్ధతిలో వీధి వ్యాపారులకు షాపుల కేటాయింపు



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంలో నెలకొన్న సమస్యలకు మున్సిపల్ అధికారులు శాశ్వత పరిష్కారం చూపారు. వ్యాపారుల మధ్య ఎటువంటి విభేదాలు లేకుండా, అందరికీ సమాన అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో షాపుల కేటాయింపును అత్యంత పారదర్శకంగా డ్రా పద్ధతి ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో, పోలీసు బలగాల రక్షణ మధ్య, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమక్షంలో విజయవంతంగా ముగిసింది. డ్రా ప్రక్రియలో భాగంగా ఒక్కో వ్యాపారికి కేటాయించిన షాప్ నంబర్‌ను అక్కడికక్కడే బహిరంగంగా ప్రకటించారు. ఈ ప్రక్రియ ముగిసిన వెంటనే, ఎవరికి ఏ షాపు కేటాయించబడిందో స్పష్టంగా తెలిసేలా జాబితాను వీధి వ్యాపారుల ప్రాంగణం ముందు ప్రదర్శించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంతమైన వాతావరణంలో ఈ కార్యక్రమం సాగడంపై వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు భద్రతపై నిఘా కరువు



**దమ్మపేట ,మహా:** పాఠశాల నుండి చిన్నారులు భయటకు వచ్చే సమయం . రోడ్డుపై కనీసం స్పీడు బ్రేకర్లు లేవు. ఇంటికి వెళ్ళాలనే ఆతృతలో విద్యార్థులు బడి గేటు తీయగానే పరుగులు తీస్తూ ఇంటిబాట పడుతున్నారు. సరిగ్గా అదే సమయంలో రోడ్డుపై కిక్కిరిసి పోయిన వాహనాలు. పట్టించుకోని పోలీసులు... ఏదైనా జరగరాని రోడ్డు ప్రమాదం సంభవిస్తే అడిగే దిక్కెవరంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశిస్తున్నారు. రోడ్డుకు ఇరు ప్రక్కల కొంత పుట్ పాత్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో నిర్మించిన డ్రైనేజీలు రోడ్డుకు ఇరు వైపులా ఉండాలని ,అవి ఎక్కడా కనిపించడం లేదని కొందరు బాహాటంగా విమర్శిస్తున్నారు. అతివేగం ప్రమాదం , మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణాలైనప్పుడు ,రోడ్డు పై వాహనాలు నిలపడం చట్టవ్యతిరేకమైన చర్యలు కాదా...? అంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు.

# క్రీడలు సమైక్యతను పెంపొందిస్తాయి



**కారేపల్లి, మహా:** క్రీడలతో మానసికోల్లాసమే కాకుండా సమైక్యత భావాన్ని పెంపోదిస్తాయని ఖమ్మం జిల్లా మైనారిటి సంక్షేమ అధికారి ఎం డీ.ముజహిద్ అన్నారు. కారేపల్లిలోని ఎస్ఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న మైనార్టీ గురుకులంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి స్పోట్స్ మీట్ ప్రారంబైంది. ప్రారంభ సూచకంగా జాతయా పతాకాన్ని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ముజహిద్ అవిష్కరించారు. క్రీడా జ్యోతి వెలిగించి గాలిలోకి బెలూన్లు వదిలారు. విద్యార్థుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈసందర్బంగా డీఎండబ్ల్యూవో మాట్లాడుతూ మైనారిటీ బాలికలకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 13 గురుకులాలు నడుస్తున్నాయన్నారు. మైనార్టీ గురుకులంలో విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.మైనార్టీగురుకులంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.1.35 లక్షలు చొప్పున ఖర్చు చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎడ్యుకేషన్ హబ్‌గా మారిందని కొని యాడారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ క్రీడా పోటీలలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన 13 పాఠశాలల నుంచి 975 మంది విద్యార్థినులు పాల్గంటున్నట్లు పేర్కొన్నారు. అండర్‌చీ14,అండర్‌చీ17 విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. స్పోర్ట్‌మీట్‌లో విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, టెన్నికాయింట్, బాల్ బ్యాడ్మింటన్ , అథ్లెటిక్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ గురుకుల ఇంచార్జ్ శ్రీనివాస్, రీజనల్ లెవెల్ కోఆర్డినేటర్(ఆర్ఎల్సీ) అరుణ కుమారి, డిఏసి అప్రోజ్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల మైనార్టీ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్‌లు డి.సావిత్రి, పసుపులేటి శైలజ, సంగీత, గీత, అఖిల, సీత, బిపాషా, పరహిన, జ్యోతి తదితరులు పాల్గన్నారు.

## భార్య సర్పంచ్, భర్త వార్డు సభ్యుడు పట్టుదలని విక్రమార్కుడు వీరభద్రుడు



**కారేపల్లి, మహా:** ఓటమితో డీలా పడకుండా ప్రతి ఎన్నికలో పోటీపడుతూ తుదకు గ్రామపంచాయతీ ఎన్నికలలో భార్యభర్తలు ఇద్దరు విజయం సాధించారు. భార్య సర్పంచ్ కాగా, భర్త వార్డు సభ్యులు విజయకేతనం ఎగరవేశారు. సింగరేణి మండలం పేరుపల్లి గ్రామపంచాయతీలో బానోత్ వీరభద్రం, బానోత్ పద్మావతిలు భార్య భర్తలు. బానోత్ వీరభద్రం కుటుంబ నుండి ప్రజాప్రతినిధిగా రావాలని పట్టుదలతో పేరుపల్లి ఉమ్మడి పంచాయతీగా ఉన్న సమయంలో బానోత్ వీరభద్రం తన అమ్మ హంకి ని సర్పంచ్ బరిలో నిలిపాడు. అమె ఓటమి పాలైంది. పేరుపల్లి పంచాయతీ పునర్విభజన తర్వాత సర్పంచ్‌గా భానోత్ వీరభద్రం స్వయంగా పోటిలో నిలిచాడు. అయినా విజయం వరించలేదు. తిరిగి వెంటనే ఎంపీటీసీ ఎన్నికలలో సానుభూతితో గెలుస్తానని ఆశతో ఎంపీటీసీగా బరిలో నిలిచినా ఓటర్లను మెప్పించలేక పోయాడు. ఈ నెల 17వ తేదిన జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో తన భార్య బానోత్ పద్మావతి ని సర్పంచ్‌గా, తాను వార్డు సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో రంగంలోకి దిగి తన శయశక్తుల కృషి చేశాడు. దీంతో విజయం వరించింది. మండలంలో అధిక మెజార్టీ 514 ఓట్ల మెజారిటీతో బానోత్ పద్మావతి విజయం సాధించగా, వీరభద్రం సైతం పేరుపల్లి 5వ వార్డులో 136 ఓట్ల మెజారిటీతో గెలుపు సాధించారు. విజయం కోసం పట్టువదలకుండా విక్రమార్కుడిలా వీరభద్రం చేసిన పోరాటాన్ని పార్టీలకు అతీతంగా గ్రామస్తులు కొనియాడుతూ అభినందిస్తున్నారు.

## దుబ్బతండాలో భారీ విజయోత్సవ ర్యాలీ




**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం దుబ్బతండా పంచాయతీలో స్వతంత్ర అభ్యర్థిగా పోటి చేసిన అంగోత్ మత్రు విజయం సాధించటంతో శుక్రవారం గ్రామపంచాయతీలో విజయోత్సవ ర్యాలీ భారీగా నిర్వహించారు. దుబ్బతండా, మేకలతండా గ్రామాలలో లంబాడ సాంప్రదాయ నృత్యాలతో రంగులు చల్లుకుంటూ ర్యాలీ సందడిగా సాగింది. తనను ఎన్నికలలో ఆశీర్వదించిన ఓటర్లకు సర్పంచ్ అంగోత్ మత్రు కృతజ్ఞతలు తెలిపారు.




# అభివృద్ధి ధ్యేయంగా సర్పంచులు కృషి చేయాలి






**పినపాక, మహా:** గ్రామ పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ లు పనిచేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఉప సర్పంచ్ ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డు మెంబర్ల గెలుపు కోసం కృషి చేసిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మనోజ్ ,మండల నాయకులు కంది సుబ్బారెడ్డి , పేరా వెంకటేశ్వరరావు , ఉడుముల లక్ష్మారెడ్డి , కస్తూరి లింగయ్య గారు, పడిగా నాగయ్య , గంగిరెడ్డి వెంకట్ రెడ్డి , గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , మైనారిటీ అధ్యక్షులు మదర్ సాహిబ్ , తోలెం కల్యాణి , కొర్స ఆనంద్ , టీడీపీ నాయకులు తోట వెంకటేష్ ,కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







## కుక్కల దాడి.. బాలుడికి తీవ్ర గాయాలు



**బూర్గంపాడు(భద్రాచలం ),మహా:** భద్రచలం అశోక్ నగర్ కాలనీ గీతాంజలి హోటల్ పక్క సందులో సాయి లక్ష్మి అనే గృహిణి 15 నుంచి 20 వీధి కుక్కలని పెంచుకోవడం జరుగుతుంది . ఈ క్రమంలో ఆ కుక్కలు వీధిలో జనాల మీద కి రావడం జరుగుతుందని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. చుట్టుపక్కల వారు ఎంత చెప్పినా వినకుండా ఆమె వాటిని రోడ్డు మీదకి వదిలేస్తూ ఉండడంతో ఇటీవల కాలంలో ఆ వీధి లో చిన్న పిల్లవాడు ఆడుకుంటూ ఉండగా కుక్కలు పిల్లవాడి పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి వీధి కుక్కలు పెంచుతున్న మహిళపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీపీ సోయం కృష్ణ వేణి, సిపిఎం సీనియర్ నాయకులు రాంపండు

**చర్ల, మహా:** మాజీ ఎంపీపీ సోయం కృష్ణవేణి,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రాంపండు శుక్రవారం అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు.మంత్రి పొంగులేటి ఆశీస్సులతో భద్రాచలం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి చేరుతున్నట్లు తెలిపారు.5 ఏళ్లపాటు ఎంపీపీగా పనిచేసి ప్రజా అభివృద్ధే ధ్యేయంగా నడుచుకున్న మాజీ ఎంపీపీ సోయం కృష్ణ వేణికి పరిసరాల గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని ప్రజల మన్ననలు పొందింది.సీపిఎంలో సుదీర్ఘ కాలంగా పనిచేసిన రాంపండు అటవీ గ్రామాలఐనా కుర్నపల్లి ఎర్ర బోరు బోధనేలి సత్యనారాయణపురం అరకొత్తగూడెం కలివేరు అభివృద్ధిలో కీలకంగా వ్యవరించాడు.ప్రజలు సైతం నేటికీ రాంపండు వెంటే ఉంటూ తమ సమస్యలను పరిష్కరించే నాయకుడి వెంట నడుస్తున్నారు.ఈ ఇద్దరి రాకతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం ఐయింది వీరితో పాటు చర్ల మాజీ వార్డు మెంబర్ కూర సుజాత, కూడా జాయిన్ ఐయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినీయర్ నాయకులు చీమలమర్రి మురళి, పోలిన లంక రాజు, పోట్రూ బ్రేమ్మానంద రెడ్డి, ముమ్మినేని అరవింద్, మద్దరాజు నరసింహారాజు పాల్గొన్నారు.





# అక్రమ ఓట్ల ఏరివేతే లక్ష్యం

**ఖమ్మం, మహా:** ఓటర్ల జాబితాలో పేరుకుపోయిన అక్రమ ఓట్లను తొలగించి, పారదర్శకమైన ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని బిజెపి జిల్లా ఇన్చార్జి బద్దం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పదాధికారుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు ఎన్నికల సంస్కరణలపై చేస్తున్న అసత్య ప్రచారాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఓటర్ల జాబితా సవరణ అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని, దీనిపై ప్రజల్లో అపోహలు సృష్టించడం విపక్షాల దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.

### కాంగ్రెస్ హయాంలో లేని అభ్యంతరాలు ఇప్పుడెందుకు?

గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అనేకసార్లు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించారని మహిపాల్ రెడ్డి గుర్తు చేశారు. నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు అందరూ ప్రధానులుగా ఉన్న సమయంలో ఈ ప్రక్రియ జరిగిందని, అప్పుడు లేని అభ్యంతరాలు ఇప్పుడు నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడితే ఎందుకు వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా 2010లో కాంగ్రెస్ హయాంలోనే రిటర్నింగ్ అధికారుల నుంచి ఓట్ల తొలగింపు అధికారాన్ని తొలగించడం వల్ల జాబితా కలుషితమైందని ఆరోపించారు. చనిపోయిన వారు, ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన వారి పేర్లు అలాగే ఉండటం వల్ల దొంగ ఓట్లకు ఆస్కారం ఏర్పడిందని, దీనిని సరిదిద్దేందుకే 2025లో మళ్ళీ ఈ భారీ ప్రక్షాళన చేపడుతున్నట్లు వివరించారు.

### ఈవీఎంలపై ద్వంద్వ ప్రమాణాలు...

ఎన్నికల్లో ఓడిపోతే ఈవీఎంలను, ఓటర్ల జాబితాలను నిందించడం ప్రతిపక్షాలకు పరిపాటిగా మారిందని నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు. 1989లో కాంగ్రెస్ హయాంలోనే ప్రవేశపెట్టిన ఈవీఎంల ద్వారా వారు గెలిచినప్పుడు మౌనంగా ఉండి, బిజెపి గెలిచినప్పుడు మాత్రం ఏడుపులు మొదలుపెట్టడం వారి ద్వంద్వ వైఖరికి సాక్ష్యమన్నారు. ఎన్నికల సంఘం ఒక స్వతంత్ర సంస్థ అని, దాని స్వయంప్రతిపత్తిని దెబ్బతీసేలా ప్రవర్తించడం తగదని హితవు పలికారు.

### కార్యకర్తలే పార్టీకి బలగం..

గత 11 ఏళ్లలో నరేంద్ర మోదీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అద్భుతమైన పథకాలను అమలు చేసిందని, గ్యాస్, తాగునీరు, ఉచిత బియ్యం, వైద్య సదుపాయాలను ప్రతి ఇంటికీ చేరవేసిందని కొనియాడారు. మౌలిక సదుపాయాల కల్పనలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని చెప్పారు. కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అలాగే ఓటర్ల జాబితాలో జరిగే తప్పులను సరిదిద్దేలా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.



## దేశ భద్రతతో చెలగాటం వద్దు.. బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

ఓటర్ల జాబితాలో విదేశీ చొరబాటుదారులు చోటు సంపాదించడం దేశ భద్రతకే ముప్పు అని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు హెచ్చరించారు. మన దేశ ప్రధానిని, ముఖ్యమంత్రులను నిర్ణయించే శక్తి చొరబాటుదారుల చేతుల్లోకి వెళ్లడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఫెన్సింగ్ వేయనివ్వకుండా విపక్షాలు దేశ ప్రయోజనాలను పణంగా పెడుతున్నాయని దుయ్యబట్టారు. హర్యానా ఓట్లపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని, ఓటమి భయంతోనే వారు ఇలాంటి 'అణు బాంబు' కథనాలు సృష్టిస్తున్నారని ఎద్దేవా చేశారు.

# నూతన సర్పంచులకు ఘన సన్మానం

## వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పిలుపు



**జూలూరుపాడు, మహా:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్ లను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎల్లంకి గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని, ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని, ఎన్నికల అనంతరం సఖ్యతతో కలసికట్టుగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పల్లెల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించాలని, సమస్యల పరిష్కారం కోసం తన వంతు బాధ్యతగా ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులను వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా నూతన వస్త్రాలను బహుకరించారు. సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్ల గెలుపు కోసం నాయకులతో పాటు కార్యకర్తలు వారి అభిమానులు అహర్నిశలు శ్రమిస్తారని, తమ గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరినీ వారిని విస్మరించవద్దని కోరారు. గ్రామాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత నాదేనని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మనం సమిష్టిగా పనిచేయాల్సి ఉందన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమం, అభివృద్ధి పథకాలు అందించేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, సొసైటీ డైరెక్టర్ సిరంశెట్టి రామారావు, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, రామిశెట్టి రాంబాబు, ధారావత్ రాంబాబు, చౌడం నరసింహారావు, లచ్చు నాయక్, రామిశెట్టి నాగేశ్వరరావు, లేళ్ల అప్పిరెడ్డి తోపాటు వార్డు సభ్యులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# ఖమ్మం సహకార కోటల్లో 'కలెక్టర్' పాలన

**ఖమ్మం బ్యూరో, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లా సహకార రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. జిల్లాలోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు దిక్సూచిగా నిలిచే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ)తో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) పాత పాలకవర్గాల శకం అధికారికంగా ముగిసింది. బుధవారం అర్ధరాత్రితో ఐదేళ్ల పదవీకాలం పూర్తి కావడంతో, ప్రభుత్వం ఎటువంటి పొడిగింపు ఇవ్వకుండానే అధికారుల పాలనకు పచ్చజెండా ఊపింది. ఈ క్రమంలోనే ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఉదయం డీసీసీబీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సహకార అధికారి (డీసీఓ) సమక్షంలో ఆయన పగ్గాలు చేపట్టడంతో, ఉమ్మడి జిల్లా సహకార కోటలన్నీ ఇప్పుడు ప్రభుత్వ యంత్రాంగం గుప్పిట్లోకి వెళ్లాయి.



### ముగిసిన ఐదేళ్ల ముచ్చట.. మాజీలైన నేతలు

రాజకీయ చైతన్యానికి మారుపేరైన ఖమ్మం జిల్లాలో సహకార సంఘాల రద్దు అంశం ఇప్పుడు పల్లె పల్లెనా చర్చాంశంగా మారింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 83 ప్రాథమిక సహకార సంఘాలు ఉన్నాయి. ఖమ్మం జిల్లా పరిధిలో 48, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 35 సంఘాలు రైతులకు సేవలందిస్తున్నాయి. ఈ సంఘాల పరిధిలో సుమారు వెయ్యి మందికి పైగా డైరెక్టర్లు, 83 మంది అధ్యక్షులు గత ఐదేళ్లుగా బాధ్యతలు నిర్వహించారు. అశ్వారావుపేట, సత్తుపల్లి, మధిర, వైరా, పాలేరు వంటి కీలక నియోజకవర్గాల్లో సహకార సంఘాలు రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత కలిగినవి. పదవీకాల పొడిగింపు కోసం ఆఖరి నిమిషం వరకు ఆశగా ఎదురుచూసిన నేతలకు నిరాశే ఎదురైంది. ఒక్కసారిగా అధ్యక్షులు, డైరెక్టర్లు మాజీలు కావడంతో సహకార భవనాల వద్ద పాత నేతల సందడి తగ్గింది.

### అధికారులకు సవాలు.. రైతులపై ప్రభావం పడకుండా జాగ్రత్తలు

సాగు పనులు ముమ్మరంగా సాగుతున్న వేళ, పాలకవర్గాల రద్దు రైతు సేవలపై ప్రభావం చూపకుండా జిల్లా కలెక్టర్ అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా మిర్చి, వరి సాగు చేసే రైతులకు ఎరువులు, విత్తనాల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సంఘాల నిర్వహణ కోసం అసిస్టెంట్ రిజిస్ట్రార్లను లేదా ప్రత్యేక అధికారులను నియమించే ప్రక్రియ వేగవంతమైంది. రుణాల మంజూరు, ధాన్యం సేకరణ వంటి కీలక ప్రక్రియల్లో ఎక్కడా జాప్యం జరగకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది.

### రాజకీయ సమీకరణాల్లో మార్పు.. కొత్త కమిటీలపై కన్ను

రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సహకార సంఘాలపై పట్టు సాధించేందుకు అధికార పార్టీ నేతలు వ్యూహరచన చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికైన వారే మెజారిటీ సంఘాల్లో అధ్యక్షులుగా ఉండటంతో, వారి స్థానంలో తమ అనుచరులను తాత్కాలిక కమిటీలలో నియమించుకోవాలని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులపై ఒత్తిడి పెరుగుతోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ సహకార సంఘాల నియామకాలు పునాదిగా మారుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా, రాజకీయ ఉత్కంఠకు కేంద్ర బిందువైన ఉమ్మడి ఖమ్మం జిల్లా సహకార రంగంలో పాత తరం పాలన ముగిసి, జిల్లా కలెక్టర్ సారథ్యంలో అధికారుల పాలన ప్రారంభం కావడం కొత్త చర్చకు దారితీసింది.

# ఆవాస విద్యార్థులకి రగ్గులు పంపిణి

**భద్రాచలం మహా:** కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భద్రాచలం మహిళా సభ్యులు నిర్వహించుకునే కిట్టి పార్టీ ద్వారా సేకరించిన నగదు నుండి 15 వేల రూపాయల విలువైన 140 రగ్గులు శుక్రవారం సరస్వతి శిశు మందిర్ అవాస విద్యాలయం విద్యార్థులకు అందజేశారు. గతంలో కూడా కెమిస్ట్ మహిళలు ప్రభుత్వ స్కూల్స్ లో విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్స్ హాస్టల్లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శిశుమందిర్ అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ అధ్యాపకురాలు గీతా మేడమ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు సోమశేఖర్ పరిమి అధ్యాపక సిబ్బంది కెమిస్ట్ మహిళా సభ్యులు పాల్గొన్నారు.



# పంచాయితీల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా: మంత్రి తుమ్మల

**చర్ల,మహా:** చర్ల మండలంలోని పంచాయితీల అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ చేనేత,జౌళి, సహకార శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చర్ల మండలం లో నూతనంగా ఎన్నికైన చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, ఉంజుపల్లి సర్పంచ్ కాక సావిత్రి, ఉపసర్పంచ్ పగిడయ్యలను దమ్మపేట మండలం గండుగులపల్లి లోని మంత్రి స్వగృహం లో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజల పట్ల భాధ్యతతో వ్యవహరిస్తూ పంచాయతీ లను సమగ్ర అభివృద్ధిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చర్ల ప్యాక్స్ చైర్మన్ పరుచూరి రవికుమార్, నూగూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు, చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, సాయి చరణ్, మురళీధర్ పాల్గొన్నారు.



# నాడు పాలేరు- నేడు గ్రామ సర్పంచ్



**కారేపల్లి, మహా :** స్థానిక సంస్థల ఎన్నికలు పల్లె ప్రాంతాల్లో వ్యక్తుల జీవితాలను తారుమారు చేశాయి. ప్రస్తుతం గ్రామంలో ఒక రైతు వద్ద పాలేరుగా పనిచేస్తున్న ఎల్లయ్య నేడు గ్రామ సర్పంచిగా ఎన్నికల్లో గెలుపొందాడు. దీనికి సంబం ధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి మండలం గేటు కారేపల్లికి చెందిన పూసం ఎల్లయ్య అదే గ్రామంలో పాలేరు పనిచేస్తున్నారు. ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చడంతో సర్పంచిగా ఎన్నికయ్యారు. ఎస్టీ జనరల్ స్థానం అవడం, అతనిలో ఉన్న మంచితనంతో గ్రామంలో పెద్దల సహకారంతో ఈ పదవి వరించింది. ఆది నుంచి పేదరిక కుటుంబం, పాలేరు పనిచేస్తూనే ఇంట్లో కుటుంబ పోషణ చూసుకుంటున్న వ్యక్తి సర్పంచి కావ డంతో కుటుంబీకులతో పాటు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## తల్లాడ సర్పంచ్‌గా గెలిచిన నాగేశ్వర రావుని సన్మానించిన ధూపాటి భద్రరాజు

**తల్లాడ, మహా:** తల్లాడలో టీడీపి మండల నాయకులు మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు గారి నివాసం లో మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా గెలిచిన పెరిక. నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) ని తల్లాడ 2 వ వార్డు (రాజుల బజార్) వాళ్ళు సర్పంచ్‌గా గెలిచిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మందపాటి. వెంకట్రాజు,కృష్ణంరాజు, ఉండి. కోటి సూర్యం రాజు, పెరిక. కిట్టు, కొమ్మినేని. సత్యనారాయణ, గుండ్ల.వేంకటి, ఇజ్జగని. గోవింద రావు, బొడ్డు. నరసింహా రావు, ఉండి. శ్రీనివాస రాజు, తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ గాంధీ ఉపాధి హామీ చట్టం పేరు రద్దు చేయొద్దు

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపాడు మండలం పాండవుల బస్తీలో ఉపాధి కార్మికులతో జి-రామ్-జీ పత్రాన్ని తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని మార్చాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా ఈరోజు పత్రాలని తగలబెట్టడం జరిగింది. ఇది దేశంలోనే ఉపాధి కార్మికులకి హక్కు ఈ హక్కుని తొలగించటానికి గాని పేరు మార్చడానికి గాని కేంద్ర ప్రభుత్వానికి మద బలం ఉందని ఉపాధి హామీ చట్టాన్ని జి- రామోజీ -జి పేరుతో మార్చటం సరేంది కాదని కార్మికులకు ప్రమాదంగా ఉపాధి మారుతుందని ఇప్పటికే 27 లక్షల ఉపాధి కార్డులను దేశంలో తొలగించడం జరిగింది, అని కేంద్ర ప్రభుత్వం 60% నిధులు ఇస్తామని 40% రాష్ట్రాలు భరించాలని చెప్పటం చాలా దారుణం ఉంది కేంద్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ ఆందోళన చేయడం జరిగింది. జరుగుతుంది రాష్ట్రాల పైన భారాల మోపితే రాష్ట్రంలో ఈవలేనప్పుడు కేంద్రం నుండి ఇవ్వలేమని చెప్పటానికి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల్ని తిప్పి కొట్టాలని ఉపాధి కార్మికులందరూ ఏకం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# గంజాయి అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి




**బూర్గంపాడు(భద్రాచలం), మహా:** స్థానిక భద్రాచలం పట్టణం లో గల సిపిఐ డివిజన్ కార్యాలయంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారంనిర్వహించడం జరిగింది.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయవాది సాధన పల్లి సతీష్ పాల్గొని మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా పట్టణ శివారు కాలనీలలో గంజాయి తాగుతున్న బ్యాచ్లు ఎక్కువయ్యాయని అదే విధంగా పట్టణంలో బెల్ షాప్ లో అధికంగా ఉన్నాయని వీటివల్ల యువత మద్యం మత్తులో మునిగిపోయి హత్యలు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఇటీవల కాలంలో భద్రాచలంలో హత్యలు చేయడం ఎక్కువయ్యా యని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. మద్యం సేవించినవాడు గంజాయి సేవించినా వారు ఏ విధంగా ఏ సమయంలో ఎక్కడ ప్రజలపై విరుచుకుపడతారు అని అని భద్రాచలం పట్టణంలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ బయటికి రావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అని అన్నారు. భద్రాచలం పట్టణ పోలీసులు బృందాలుగా విడిపోయి శివారు కాలనీలలో గంజాయి మత్తుకి బానిసైన యువకులను గుర్తించి వారికి సరైనటువంటి కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులను కూడా కౌన్సిలింగ్ ఇవ్వాలని పోలీసు వారిని కోరారు. అదేవిధంగా హత్య చేసిన వారికి జిల్లా స్థాయిలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి త్వరగా విచారణ జరిపించి వారికి కఠినంగా శిక్ష పడేలా చూడాలని న్యాయస్థానాలను కోరారు. అధికారులు కాలనీలో ఉన్నటువంటి నిరుద్యోగ యువత ను గుర్తించి వారు చెడు వ్యసనాలకు బానిసలు అవ్వకుండా వారికి కౌన్సెలింగ్లు ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా అధికారులు కృషి చేయాలని కోరారు. పట్టణంలో అక్రమంగా బెల్ట్ షాపులు నడిపే వారిపై పోలీసులు ,ఎక్సైజ్ వారు కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.
ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కొక్కిరేణి అశోక్ కుమార్, ఏ ఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నారపొంగు రమేష్ పట్టణ నాయకులు పసుపులేటి సాయి ఏఐవైఎఫ్ నాయకులు చీదరగడ్డ శేఖర్, క్రాంతి కుమార్ అభి ,మహేష్ భాస్కర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది.

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా మాణిక్యారం సర్పంచ్ భూక్యా పద్మ

**కారేపల్లి, మహా:** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని మాణిక్యారం నూతన సర్పంచిగా ఎన్నికైన భూక్యా పద్మ వాచ్య అన్నారు. కారేపల్లి మండలం మాణిక్యారం సర్పంచ్ ఎన్నికలలో విజయం సాధించిన పద్మ శుక్రవారం మాట్లాడుతూ తాము ఆది నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామని, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పార్టీని విడ లేదన్నారు. గత సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో రెండు సార్లు అపజయం పాలైనా, ఆర్థికంగా నష్టపోయినా, చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో, ఈసారి ఎన్నికల బరిలో నిలబడ్డామన్నారు. ఈ ఎన్నికలలో తనను మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్క ఓటరుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తమను వెన్ను తట్టి ప్రోత్సహించి, తమ గెలుపుకు ఎనలేని కృషి చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు, అదేవిధంగా తమ గెలుపుకు పూర్తిగా సహకరించిన రాష్ట్ర యువజన నాయకుడు యడ్లపల్లి సంతోష్, మాణిక్యారం గ్రామ శాఖ అధ్యక్షుడు చాగంటి వెంకటేశ్వర్లు (చిన్న) తో పాటు గ్రామంలోని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అందరికీ తాము ఎప్పటికీ రుణపడి ఉంటామని తెలిపారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.



## కేశవాపురం సర్పంచ్‌గా సంచలన విజయం సాధించిన వనిగండ్ల మాధవరావు



**తల్లాడ, మహా:** తల్లాడ మండలంలోని కేశవాపురం సర్పంచిగా వనిగండ్ల మాధవ రావు సంచలన విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున బరిలో ఉన్న ఆయన సమీప కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థి వడ్లముడి వెంకటేశ్వరావుపై విజయం సాధించారు. ఉప సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన సాధం రమేష్ ను ఎన్నుకున్నారు. ఇరు పార్టీల నాయకులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికల పోరును తీసుకొని చరిత్రలో కనివిని రీతిలో మాధవరావు విజయభేరి మోగించారు. ఎంతో సౌమ్యుడుగా పేరు పొందిన ఆయన గెలిసి తన సత్తాను నిరూపించుకున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రెండు వార్డులు, బీఆర్ఎస్ పార్టీకి మూడు వార్డులు, తెలుగుదేశం పార్టీకి ఒక వార్డులను కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ నుండి చిన్నంశెట్టి శ్రీకాంత్, సాధం రమేష్, బీఆర్ఎస్ నుండి వనిగండ్ల పద్మావతి, పసుపులేటి రామకృష్ణ, మాగంటి దేవదానం, తెదేపా నుండి కట్ట భద్రమ్మ వార్డు సభ్యులుగా గెలుపొందారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.